HHR17-1-5-TE

# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంథము - కార్యక్రమం 5

**అనౌన్సర్a:...**క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంథంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హర్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంథంలోని సందేశాన్ని అర్థం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

మన అతిధులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న ప్రోఫసర్. నలబైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు.

డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చీలో సీనియరు పాస్టరుగా ఉన్నారు.

డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సేమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:...**మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్. ఈ కార్యక్రమం చూస్తున్నందుకు వందనములు. క్రొత్తగా చూస్తున్న వారికి చెబుతున్నాం. ఈ కార్యక్రమంలో ప్రకటన గ్రంథంలోని ఒక్కొక్క అధ్యాయాన్ని వరుసగా లోతుగా పరిశీలించి వివరిస్తున్నాం. సరేనా? ప్రకటన గ్రంథంలోని ప్రవచనాలను వివరిస్తూ 140 పుస్తకాలను వ్రాసిన ముగ్గురు బైబిలు పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. కనుక నిపుణులు మనమధ్య ఉన్నారు. ఈ ముగ్గురు, నేను పరిచయములో చెప్పినట్లుగా డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడేస్.

మనం ఇంత వరకు మాట్లాడుకున్న సంగతుల్ని క్లుప్తంగా మరొక సారి చెప్పుకుందాం. ఎడ్. సువార్త సందేశాన్ని ప్రకటించేందుకు దేవుడు పంపించిన ఇద్దరు సాక్షుల్ని గురించి ఇప్పుడు మాట్లాడుకోబోతున్నాము. సరేనా? వారికి ప్రత్యేకమైన అధికార మివ్వబడింది ఐతే దానికి ముందు, కార్యక్రమంను మొదటిసారి చూస్తున్న వారికోసం అంశాన్ని క్లుప్తంగా చెప్పండి.

**డా. ఎడ్ హిండ్సన్:...**సరే, జాన్. మనం ప్రకటన గ్రంథంలో దాదాపు మధ్య భాగానికి చేరుకున్నాము. మొదటి అధ్యాయం, ఈ గ్రంథాన్ని పరిచయం చేస్తుంది. పునరుత్థానుడైన క్రీస్తు పత్మసు దీవిలో యోహానుకు ప్రత్యక్షమై ప్రకటన గ్రంథాన్ని వ్రాయమని అతడికి ఆజ్ఞాపించాడు. తర్వాత 2,3 అధ్యాయాలలో యేసు చెప్పినట్లు ఆసియా మైనరులోని ఏడు సంఘాలకు యోహాను లేఖలను వ్రాసి పంపాడు. సంఘానికి ప్రభువుగా ఆయన అధికారంతో మాట్లాడుతున్నాడు.

తర్వాత, 4, 5 అధ్యాయాలలో పరిష్కరించబడబోతున్న ఒక ముఖ్యమైన సమస్యను ఈ గ్రంథంలో చూస్తున్నాం. యోహాను పరలోకానికి ఎత్తబడ్డాడు. సింహాసనంపైన దేవుని చూసాడు. ఆయన చేతిలోని ఏడు ముద్రల గ్రంథాన్ని విప్పుటకు యోగ్యుడు ఎవడును కనపడలేదు. గొర్రెపిల్ల యేసు వచ్చువరకు దానిని ఎవ్వరూ విప్పలేరు. తర్వాత మన పాపముల కొరకు మరణించిన దేవుని గొర్రెపిల్లలా, యేసు ప్రకటన

గ్రంథమంతటా వర్ణించబడటం చూస్తున్నాం. ఆయన యోగ్యుడు. ఆయన వచ్చి గ్రంథాన్ని విప్పి తీర్పులను ప్రకటించగలడు. ఆ తర్వాత, ఆయన ముద్రలను విప్పుతుండగా ఆరు నుండి 11 వరకు అధ్యాయాలలో ప్రత్యేక తీర్పులను చూడగలం. ఆరు ముద్రలు విప్పబడినవి గొర్రెపిల్ల ఉగ్రత వెలుపలికొస్తున్నది.

తర్వాత కొంత విరామం. ఇప్పుడు ఏడవ ముద్ర విప్పబడింది ఆ ఏడవ ముద్రలోంచి ఏడు బూరల తీర్పులు ప్రకటించ బడటం చూస్తున్నాం ఈ ఏడు బూరల తీర్పుల తర్వాత అకస్మాత్తుగా వచ్చిన చిన్న విరామంలో ఒక చిన్న పుస్తకాన్ని తినివేయమని యోహానుకు ఆజ్ఞాపించబడింది. ఇద్దరు ప్రావక్తలు చంపబడుతున్నారు. తర్వాత వారు మరల బ్రతుకుతున్నారు. ప్రకటన గ్రంథంలో ఇలాంటి సంగతులెందుకు వ్రాయబడి ఉన్నాయో చర్చించబోతున్నాము.

**ఆంకర్ బర్గ్:...**మంచిది. చిన్న పుస్తకంతో ప్రారంబిద్దాం. ప్రకటన గ్రంథంలో చెప్పబడిన ఈ చిన్న పుస్తకమేమిటి?

**డా. రోన్ రోడేస్:...**ఈ చిన్న పుస్తకాన్ని గురించి వివిధరకాల అభిప్రాయాలున్నాయి. ఇటీవలనే నేను దీన్ని గురించిన వ్యాఖ్యానాల్ని చదువుతున్నప్పుడు మునుపు మనం మరో పుస్తకాన్ని గురించి చర్చించుకున్న విధంగా, ఇది భూమి యొక్క హక్కు పత్రమై యుండవచ్చునని ఒకతను వ్రాశాడు.

**ఆంకర్ బర్గ్:...**తోలు చుట్టాలతో

**రోడేస్:...**మరికొందరు ఇదే ఏడు ముద్రల గ్రంథమని వ్రాశారు. మహా శ్రమల కాలంలో రాబోయే ప్రవచనాలు ఇందులో వ్రాయబడి ఉన్నాయని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను. దీనికి నన్ను పేరు పెట్టమంటే రాబోయే సంగతులని పేరుపెడతాను. మా ప్రొఫెసరు డ్వైట్ పెంతెకోస్ట్ కూడా ఇలాగే చేస్తుంటాడు. యోహాను ఆ చిన్న పుస్తకాన్ని తినివేసి నందున, దానిలో ఈ సమాచారం ఉన్నదనుకుంటున్నాను తేనెవలె మధురంగా

ఉన్నది గాని తర్వాత చేదయ్యింది. క్రైస్తవులకు రాబోతున్న మంచి రోజుల్ని గురించి ఇది తెలుపుతున్నదనినేను అనుకుంటున్నాను. త్వరలో మనకు వెయ్యేండ్ల పాలన రాబోతున్నది. వర్ణించ శక్యము కానంత నిత్య రాజ్యం మనందరికీ రాబోతున్నది. ఇదే మధురమైనది. అది యోహాను కడుపులోకి వెళ్లి చేదుగా మారింది. ఇది అవిశ్వాసులను గురించి వారిపైకి రానున్న తీర్పులను గురించి రూపకాలంకార విధానంలో వ్రాయబడినది నేను తలుస్తున్నాను; ముఖ్యంగా, చివరిలో త్వర త్వరగా రాబోయే భయంకర పాత్రల తీర్పులు దీనిని వివరిస్తున్నాయి.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ఐతే మార్క్, దానితో పాటు ఇద్దరు ప్రవక్తలను గురించి కూడా చెప్పబడింది. వాళ్ళెవరు? వాళ్ళేంచేయనున్నారు? వారి సంకల్పమేమిటి?

**డా. మార్క్ హిట్చ్ కాక్:...**దీని తర్వాత ప్రకటన పదమూడవ అధ్యాయంలో ఒక క్రూర మృగ మున్నది క్రీస్తు విరోధి, అబద్ద ప్రవక్త. రాబోయే ఈ శ్రమల కాలంలో సాతాను ప్రవక్తలను ఇద్దరు సాక్షులను పంపిస్తున్నాడు. ఈ ఇద్దరు సాక్షులు లోకంలో ప్రవచిస్తుంటారు. ఇద్దరు పురుషులు. వీరిని సాక్షులంటున్నారు. బోధించేవారిని లేఖనాల్లో సదా సాక్షులనే సంబోధించారు. వారు గోనె పట్ట ధరించుకున్నారు. వారు చనిపోయి మూడున్నర రోజుల తర్వాత బ్రతికారు.

ఈ ఇద్దరు సాక్షులు 1260 రోజులు లేక 42 నెలలు, లేక మూడున్నర ఏళ్ళు పరిచర్య చేస్తారని వ్రాయబడింది. శ్రమల కాలం ఆరంభంలోనో, లేక చివరిలోనో ఉన్న మూడున్నర ఏండ్లు. ఆ యిద్దరు సాక్షులు చంపబడతారు. వారు చనిపోతారు. మూడున్నర రోజుల తర్వాత లోకస్థులందరు చూస్తుండగా వారు అద్భుతంగా మరణంలోంచి లేపబడతారు. ఈ సాక్షులను దేవుడు మరణం లోనుండి లేపుతున్నాడు. వారెవరని మళ్ళీ అనేక భిన్నాభిప్రాయాలున్నాయి. గతంలో జీవించిన ఈ ప్రజలను దేవుడు మరల తీసుకుని వస్తాడన్నాడా?

వీరు హనోకు ఏలీయాలని కొందరంటున్నారు. మరికొందరు వీరు మోషే ఏలీయాలు అంటున్నారు. మరికొందరు, వీరు భవిష్యత్తులో దేవునిచే లేపబడే ఇద్దరని, వారు గతంలో జీవించ లేదని చెబుతున్నారు. ఐతే, మనమీ అంశాన్ని అర్ధరహితంగా వాదించకూడదు. వారు ఏలీయా, మోషేలని నా అభిప్రాయం. మోషే, ఏలీయాలను గురించి పాతనిబంధన చివరి పుస్తకం మలాకీలో ప్రస్తావించబడింది. వారిద్దరూ మత్తయి 17 లో రూపాంతర కొండపై యేసుతో రెండవ రాకడను సూచిస్తూ కనిపించారు. మోషే, ఏలీయాలు చేసిన పనులనే వారు చేశారు. మోషేలాగే నీటిని రక్తంగా మార్చారు ఏలీయాలా అగ్నిని పైనుండి రప్పించారు. కనుక దేవుడు అంత్యకాలంలో తెరను దించి పనిని ముగించేందుకు తనను గురించి సాక్ష్యమిచ్చేందుకు ఈ లోకానికి పిలిపిస్తున్నాడేమో.

**ఆంకర్ బర్గ్:...**లోకం వారిని ద్వేషిస్తున్నది.

**హిట్చ్ కాక్:...**ఔను, లోకం వారిని ద్వేషిస్తున్నది. ఒక వేల వీరు ఎనిమిదీ, తొమ్మిదీ అధ్యాయాలలో మనం చూస్తున్న బూరల తీర్పులను రప్పించేందుకు వాడ బడిన మానవపరికరాలేమో. మోషే, ఇగుప్తుపైకి తీర్పులను రప్పించినట్లుగా, వీరిప్పుడు ప్రజలపైకి తీర్పులను రప్పిస్తున్నారు. అదే నిజమైతే, లోకం వీరినేందుకు ద్వేషిస్తూ చంపాలనుకుంటున్నదో మీరు అర్ధం చేసుకోగలరు.

**ఆంకర్ బర్గ్:...**సరే మరొక సంగతి. లోకమెందుకు వారిని చంపాలేకున్నది?

**హిట్చ్ కాక్:...**లోకం వారిని చంపలేదు. బైబిలు చెబుతున్నది -

**ఆంకర్ బర్గ్:...**ఎందుకు చంపలేరు?

**హిట్చ్ కాక్:...**ఈ లోకంలో దేవుడు వారిని కాపాడతాడని...

**ఆంకర్ బర్గ్:...**ఏవిదంగా?

**హిట్చ్ కాక్:...**బైబిలు చెబుతున్నది – వారి నోటనుండి అగ్ని బయలు వెడలి హాని చేయువారిని దహించి వేయునని బైబిలు చెబుతున్నది. ఐతే, వారు అక్షరాలా అగ్నిని చిమ్మే మానవ యంత్రాల్లా ఉంటారా? అని కొందరు ప్రజలిప్పుడు అడుగుతున్నారు. మళ్ళీ మనం ఏలియా జీవితాన్ని గమనించాలి. గతంలో, ఏలియా పైకి యాభైమంది సైనికులు రెండుసార్లు చంపేందుకు వచ్చారు. ఏలియా ప్రార్ధించగానే దేవుడు పైనుండి అగ్నిని పంపి వారిని చంపాడు. కనుక వారి నోటనుండి అగ్ని రావడమనగా, వారు వాక్యాన్ని ప్రకటించినపుడు వారి శత్రువులను దేవుడు నాశనం చేస్తాడని అర్ధం చేసుకోవాలి. కనుక, పరిచర్య చేస్తునప్పుడు, అక్షారాలా వారిని ఎవ్వరూ చంపలేరు. ఐతే వారు సువార్తను ప్రకటించడం ముగించిన తరువాత, క్రూర మృగంచేతనే, క్రీస్తు విరోధి చేతనే వారు చంపబడేందుకు దేవుడు అనుమతిస్తాడు. ఇది మనకు అద్భుతంగా అన్వయిస్తుంది అనుకుంటున్నాను. దేవుడు మన ద్వారా తన పనిని ముగించుకునేంత వరకు అపాయం సోకదు. పరిచర్యను ముగించేంత వరకు అపాయముండదు.

**ఆంకర్ బర్గ్:...**రోన్, వారి అంతం ఎలాగుంటుంది? ఈ లోకం ఏంచేస్తుంది? వారెలా లేపబడతారు?

**రోడేస్:...**ఇది నిజంగా అద్భుతమైన విషయం. వారి శవాల్ని పాతిపెట్టరు. మూడున్నర రోజులు శవాలు వీధిల్లో పడి ఉంటాయి. లోకమంతా ఆ శవాలను చూస్తుంది. ఒకవేళ టీవీల్లో లేక ఇంటర్నెట్ లో దాన్ని చూస్తారేమో. వీడియోల్ని అందరు చూస్తారు. ప్రజలు సంతోషిస్తూ ఒకరికి ఒకరు బహుమతుల్ని పంపించుకుంటారు. ప్రవక్తల మరణాన్ని బట్టి ఉత్సహిస్తుంటారు. మీరిక్కడ ఒక సంగతిని అర్ధం చేసుకోవాలి, పునరుత్థానకాలంలో ముఖ్యంగా పాతనిబంధన కాలంలో మృతుల్ని పాతిపెట్టకపోవడం చాలా పెద్ద అవమానం. ఈ రోజుల్లో, మనం శవంపై ఉమ్మివేసిన దానితో సమానం. చాలా పెద్ద అవమానం. కనుక దేవుని ప్రవక్తలు చంపబడిన తరువాత, ప్రపంచం మొత్తం ఈ సాక్షుల శవాలను అవమానపరుస్తుంది. ఆతర్వాత ఒక

అద్భుతం జరుగుతున్నది. జీవాత్మ వారిలో ప్రవేశించగా వారు లేచి నిల్చున్నారు. అందరూ భయపడుతున్నారు.

**ఆంకర్ బర్గ్:...**ఔను. దీన్ని టివి లో చూస్తే ఎలా ఉంటుందో!

**రోడేస్:...**వారు మృతుల్లోంచి లేచి, "ఏమైనా ప్రశ్నలున్నాయా?" అని అడగటాన్ని మనసులో ఊహించుకుంటున్నాను. చూశారా, వారిని లేపి దేవుడొక సంగతిని చెబుతున్నాడు తర్వాత వారు పరలోకానికి వెళ్ళారు. అక్కడేం జరుగుతున్నదో చూడండి. ప్రపంచం మొత్తం చూస్తున్నది. క్రీస్తు విరోధి ఓడించబడటం ఇప్పుడు ప్రజలందరు చూశారు. ఇది దేవుని పని అని అందరూ గ్రహిస్తారు.

**హిండ్సన్:...**ఆ యిద్దరు సాక్షుల్ని మరల పైకెత్తినందుకు మరొక కారణ మున్నదనుకుంటున్నాను. ఎందుకంటే వారు ముందే పరలోకానికి వెళ్లి ఉన్నారు. "నేను విశ్వాసుల నందరిని అనగా క్రైస్తవ సంఘాన్ని పరలోకానికి తీసుకెళ్ళడం మునుపే జరిగిపోయింది". అది మరొక సంగతి అన్నట్లుగా దాన్ని వివరించడానికి మీరు ప్రయత్నించారు. పైకెత్తబడటమంటే ఏమిటో చూపిస్తున్నానని దేవుడు చెబుతున్నాడేమో. "మాకీ సంగతులేవీ తెలియవు, దేవుడు మాకు నిదర్శనాల్ని చూపలేదని" ప్రజలు చెప్పకుండా, దేవుడు దీన్ని చూపించి ప్రజలు తన వద్దకు వచ్చే అవకాశాన్నిస్తున్నాడేమో. అనేక నిదర్శనాలు. ప్రజలకు దేవుని వద్దకు వచ్చే అవకాశం ఎప్పుడూ ఉన్నది. వాళ్ళు వస్తారా రారా అనేదే ప్రశ్న.

**ఆంకర్ బర్గ్:...**సరే, ప్రజలారా! ఈ అద్భుత సమాచారాన్నందించిన తర్వాత చిన్న విరామం తీసుకోబోతున్నాం. తర్వాత, బైబిలు ఇక్కడ కొంచం విరామం ఇచ్చినట్లున్నదనే అంశాన్ని పరిశీలిద్దాం. సరేనా? ఆయా సంఘటనలతో ప్రమేయమున్న ప్రధాన పాత్రలు ఇక్కడ కనబడతారు. ఇదొక స్కోర్ బోర్డ్ లా ఉన్నది. అన్ని పేర్లను బోర్డుపై వ్రాసి ఎవరు ప్రధాన పాత్రదారులో చెప్పడం.

విరామం తర్వాత ఆ సంగతిని మాట్లాడబోతున్నాం. చూస్తూనే ఉండండి.

*****

**ఆంకర్ బర్గ్:...**సరే మేము మళ్ళీ వచ్చాం. డా. ఎడ్ హడ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడేస్ లతో చర్చిస్తున్నాం. ఇక్కడ ఒక చక్కని అంశమున్నది. ఉన్నట్లుండి, ప్రకటన గ్రంథం మధ్యలో పన్నెండవ అధ్యాయంలో కొంచం విరామం కనిపిస్తుంది. పాత్రధారుల పరిచయం జరుగుతుంది. జరుగుతున్న సంగాతుల్లో ఎవరు ప్రధాన పాత్రదారులనేది తెలుస్తుంది. ఎడ్ మీరు ఇక్కన్నుంచి ప్రారభించండి.

**హిండ్సన్:...**ఇది అమెరికాలో బేస్ బాల్ ఆటకు వెళ్లినట్లున్నది. ప్లే బుక్కును చూస్తే, మధ్యలో స్కోర్ బోర్డు ఉంటుంది. దానిలో ఈ రోజు ఆడుతున్న వారి పేర్లను చూడగలం. అంత్యదినాలలో జరిగే మహా నాటకంలోని ప్రధాన పాత్రల పేర్లను దేవుడు ప్రకటన గ్రంథం మధ్య భాగంలో తెలియచేస్తున్నాడు. మొదట ప్రసవ వేదన పడుతున్న స్త్రీని చూస్తాం. తర్వాత శిశువును చంపాలనుకుంటున్న ఘట సర్పం. ఆమె శిశువు మగ శిశువని వ్రాయబడింది. ఆ శిశువు దేవుని వద్దకు తీసుకుపోబడుతున్నాడు. తర్వాత మిఖాయేలు ఆ ఘట సర్పంతో, అతడి దూతలతో యుద్ధం చేస్తున్నాడు. తర్వాత ఆమె సంతానంలో శేషించిన వారు అరణ్యానికి పారిపోయారు. సముద్రంలోంచి వచ్చిన క్రూర మృగాన్ని పలువురు క్రీస్తు విరోధి అంటున్నారు. భూమిలోంచి వచ్చిన క్రూర మృగాన్ని అబద్ద ప్రవక్త అంటున్నారు. కనుక ఈ సంగతుల్ని ఎలా వివరించాలనే ప్రశ్నకు జవాబు ప్రకటన గ్రంథంలోని అంశాల ద్వారా, ముఖ్యంగా ఆమె ఎవరు, ఆమె సంతానంలో శేషించిన వారెవరు అనే అంశాల్లో లభిస్తుంది.

**ఆంకర్ బర్గ్:...**సరే రోన్, ప్రారబిద్దాం. పరలోకమందు ఒక గొప్ప సూచన కనపడెను. సూర్యుని ధరించుకొనిన స్త్రీ. పాదముల క్రింద చంద్రుడు, శిరస్సుపై పన్నెండు నక్షత్రాల కిరీటం. ఆమె గర్భినియై ప్రసవ వేదనలో కేకలు

వేయుచుండెను. దీన్ని గురించి అనేక వివరణలున్నాయి. ఐతే బైబిలు సహాయపడుతున్నది. ఇలాంటి సూచనలు ఇవ్వబడినప్పుడు, ఈ మాట ఎవర్ని గురించి చెప్పబడిందో బైబిలే తెలియచేస్తుంది. వివరించండి.

**రోడేస్:...**కొందరు ఈ స్త్రీ మరియ అని తలుస్తున్నారు. ఎందుకంటే మరియ మగ శిశువును యేసును కన్నది. ఐతే ఈమెను గురించి చెప్పబడిన వివరణలు మరియకు సరిపోవడంలేదు. మరియ సూర్యుని ధరించుకున్నదని, పాదముల క్రింద చంద్రుడు శిరస్సుపై పన్నెండు నక్షత్రాల కిరీటమున్నదని ఎక్కడా చెప్పబడలేదు. క్రీస్తు విరోధి, సాతానుల హింసను భరించ లేక మరియ అరణ్యానికి పారిపోయినట్లు ఎక్కడా వ్రాయబడలేదు. కనుక ఇది అతకదు.

దీన్ని అర్థం చేసుకునేందుకు కొన్ని అంశాలు బైబిలులోనే ఇవ్వబడినవి. మీరు ఆదికాండం 39:9-10 ని గమనించండి. బైబిలులో, సూర్యుడు చంద్రుడు, 12 నక్షత్రాలను గురించి వ్రాయబడిన మరొక వాక్యం ఇదొక్కటే. ఇక్కడ యోసేపు ఒక కలకంటున్నాడు. సూర్య చంద్రులును... నక్షత్రములును, నాకు సాష్టాంగ పడి నమస్కరించాయని అతడు తన సోదరులకు చెప్పాడు. ఇది ఇశ్రాయేలు.

**ఆంకర్ బర్గ్:...**ఊ. ఇది ఇశ్రాయేలు.

**రోడేస్:...**ఇది ఇశ్రాయేలని తెలుస్తుంది. ఆమె ఇశ్రాయేలు. ఆమె కనిన శిశువు యేసు క్రీస్తు. ప్రసవవేదన నొప్పులను గురించి చెప్పిన వాక్యం విషయంలో అనేక వాదోప వాదాలు జరిగాయి. యూదుల చరిత్రను మీరు గుర్తుకు తెచ్చుకుంటే యేసు పుట్టుకను ఆపేందుకు సాతాను మొదటి నుండి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఉదాహరణకు యూదులను పూర్తిగా నాశనం చేయాలని ప్రయత్నించిన హామాను గుర్తుకొస్తున్నాడు. రాజైన యేసును చంపేందుకు శిశువుల నందరినీ చంపిన హేరోదు గుర్తుకొస్తున్నాడు. ఇవన్ని సాతాను ప్రోత్సాహం వలననే జరిగి ఉంటాయి. ఈ శ్రమలన్ని ఆ స్త్రీ ప్రసవవేదనయేనని నేను వివరణ ఇస్తున్నాను.

**ఆంకర్ బర్గ్:...**సరే. ఆమె సంతానంలో శేషించిన వారిని గురించి చెప్పండి.

**రోడేస్:...**మహా శ్రమలకాలంలో ఇశ్రాయేలు దేశం శుద్ధీకరించబడుతుందని లేఖనాలు మనకు చెబుతున్నాయి. దీన్ని మనం జెకర్యా గ్రంథంలో చూడగలం. ఈ శుద్ధీకరణలో మూడింట రెండు వంతుల మంది యూదులు హతులౌతారనుకుంటున్నాను. ఆమె సంతానంలో శేషించిన వారు అరణ్యంలోకి పారిపోతారు. వీరు యెరూషలేముకు దక్షిణాన, పెట్ర, బస్రా ప్రాంతాలకు వెళ్తారనుకుంటున్నాను. శత్రుసైన్యాల దాడులనెదుర్కొనేందుకు అనువైన ప్రాంతాలివి. శ్రమలకాలపు చివరలో ఈ ప్రాంతంపైన క్రీస్తు విరోధి దాడి చేయబోతున్నాడు ఐతే ప్రస్తుతానికి ప్రమాదం లేదు. శేషించిన వారిపైన క్రీస్తు విరోధి వరదల్ని పంపుతాడని వాక్యం చెబుతున్నది. కొందరు ఇది అక్షరాలా నీళ్ళ వలన వరదలు అంటున్నారు. మరికొందరు ఇది వరదల్లా వచ్చే సైన్యాలని దాడులని చెబుతున్నారు. ఏదేమైనా, భూమి ఆమెకు ఇక్కడ సహాయపడుతున్నది. నదీ ప్రవాహమైతే భూమి ఆ నీటిని మింగివేస్తున్నది సైన్య సమూహమైతే, అక్కడ భూకంపంకలుగుతున్నదేమో. భూమి తెరుచుకుని శత్రు సైన్యసమూహములను మింగి వేస్తున్నదేమో.

**ఆంకర్ బర్గ్:...**ఏదేమైనా, దేవుడు కాపాడతాడు.

**రోడేస్:...**మనం ఎలా ఆలోచించినా, ఈ భూమిపైన కార్యాలన్నిటిని దేవుడు నియంత్రిస్తున్నాడు. భూమిని వాడుకుని వారిని కాపాడుతాడు పారిపోతున్న వీరికి భూమి స్నేహితురాలిగా మారింది.

**ఆంకర్ బర్గ్:...**సరే. శిశువును గురించి చర్చిద్దాం. ఈ శిశువు క్రీస్తేనని అంగీకరించిన బైబిలు పండితులెవరైనా ఉన్నదంటారా?

**హిండ్సన్:...**లేదు, బైబిలు పండితులు అందరు అంగీకరిస్తున్నారు. ఆయనే యేసు. ఎందుకంటే పునరుత్థానంలో సింహాసనం వద్దకు ఎత్త బడినది యేసే. వాక్యం యేసును గురించే చెబుతున్నది. ఆయన మన శిశువు ఆయనే; కింగ్ జేమ్స్ అనువాదములో 'మెగా శిశువుని' వ్రాయబడింది మెగా శిశువనగా యేసు

క్రీస్తే. మరొకరు అని అనుకో కూడదు. ఈయన యేసు క్రీస్తు. ఇశ్రాయేలు వంశంలో నుండి వచ్చిన యేసు క్రీస్తు ఈయన మత్తయి సువార్త, దావీదు కుమారుడగు యేసు క్రీస్తు వంశావళి అనే మాటలతో ప్రారంభమౌతున్నది. ఇశ్రాయేలు స్త్రీగా వర్ణించ బడింది. ఈ వంశంలో నుండే మెస్సయ్య వచ్చాడు. ఆమె సంఘం కాదు. ఆమె యేసు క్రీస్తుకు తెల్లిగా చెప్పబడినందున, సంఘమనగా యేసు క్రీస్తుకు వధువు. ఇది పూర్తిగా వ్యత్యాసమైన బాధ్యత తర్వాత ఘటసర్పమనగా ఏమిటనే ప్రశ్న ఈ సంగతి వాక్యంలోనే వివరించ బడింది.

**ఆంకర్ బర్గ్:...**ఔను మార్క్ మీరు చెప్పండి. ఘటసర్పాన్ని గురించిన ఇతర వివరాలు.

**హిట్చ్ కాక్:...**ఎడ్, చెప్పినట్లుగా ఈ ఘటసర్పం గురించి వాక్యంలో వివరంగా వ్రాయబడింది. అపవాది అనియు, సాతాను అనియు. ఆ ఆది సర్పానికి పేరున్నది. కనుక అదేమిటని స్పష్టంగా తెలుస్తున్నది. పురాతన కాలంలో జరిగిన యుద్ధం కూడా ఇక్కడ ప్రస్తావించబడడం ఆశ్చర్యంగా ఉన్నది. ఎందుకంటే సాతాను పరలోకంలో నుండి త్రోసివేయబడటమే ఇది. దీనితోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగామునీడ్చి భూమి మీద పడవేసెనని వ్రాసి ఉన్నది. ఇది సాతాను పరలోకంలో నుండి పడిన సందర్భాన్ని దూతలలో మూడవ భాగం సాతానుతో కూడా పడిన సందర్భాన్ని సూచిస్తున్నదేమో.

**ఆంకర్ బర్గ్:...**అతడితో పతనమయ్యారు.

**హిట్చ్ కాక్:...**ప్రారంభంలోనే, ఆదికాండం 3:15 లో, స్త్రీ సంతానంలో నుండి వచ్చిన వ్యక్తి సర్పాన్ని తలమీద కొట్టి నలగగొడతాడని వ్రాయబడి ఉన్నది. ఆయన, అబ్రహాము, ఇస్సాకు యాకోబుల సంతానంలో నుండి వస్తాడు కనుక సాతాను ఈ పురాతన విరోధంతో యూదులపైన పగ తీర్చుకుంటున్నాడు. మెసయ్య ఈ లోకంలో జన్మించకుండా ఆపలేకపోయిన సాతాను, తర్వాత ఏం చేస్తున్నాడంటే రెండవ ప్రణాళికకు మారిపోతున్నాడు. మెసయ్య పరిపాలించబోతున్న ప్రజలను నాశనం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడు.

**ఆంకర్ బర్గ్:...**ఔను మనకిప్పుడు.

**హిట్చ్ కాక్:...**కనుక, సాతాను ప్రణాళిక మనకిక్కడ స్పష్టంగా వివరించబడింది.

**ఆంకర్ బర్గ్:...**ఔను, ముందుకు వెళదాం. ఇక్కడ మనం సాతాను గురించి చర్చిస్తున్నపుడు, పరలోకంలో ఉన్న దేవునితో యోబు కాలం నుండి నేరుగా మాట్లాడగలిగిన సాతాను గుర్తుకొస్తాడు. దేవుని సంహాసనం ఎదుట విశ్వాసులను నిందించాడు. ఐతే కథలో ఈ భాగంలో ఏదో సంగతి జరిగినందున దేవుడు విసిగిపోయి సాతానును తోసి వేశాడు. కొన్ని కొత్త పాత్రలు కనిపిస్తున్నాయి. సాతాను ఉన్నాడు. అంతేకాక మిఖాయేలు, అతడి దూతలు ఉన్నారు అక్కడేంజరిగింది?

**హిండ్సన్:...**సరే, పరలోకంలో జరిగిన యుద్ధం తర్వాత సాతాను కొంతకాలం భూమికి పడదోయబడ్డాడు. కనుక ఇది అసలైన పతనం కాదు. అది గతంలోని త్వత్వంలో జరిగింది. ప్రకటన గ్రంథంలో సాతాను అన్నిటినీ పోగొట్టుకుంటున్నాడు. తన కోపాన్ని భూనివాసులపైన చూపిస్తున్నాడు. తర్వాత, క్రీస్తు ఈ లోకానికి తిరిగి వచ్చినపుడు సాతాను వెయ్యేండ్లు అగాధంలో బంధించబడతాడు. దానినుండి విడుదల పొందిన తర్వాత, నిత్యకాలం అగ్నిలో పడవేయబదతాడు. కనుక, ఇక్కడ సాతాను మూడు విధాలుగా బడించబడుతున్నాడు. ఇక్కడ ప్రశ్న – కొంతకాలం భూలోకానికి భూలోకానికి పడవేయబడిన సంగతేమిటి? ఇది శ్రమలకాలంలోని చివరి మూడున్నర సంవత్సరాలవాలే ఉన్నది. కనుక మనం గొర్రెపిల్ల ఉగ్రత క్రింద, సాతాను ఉగ్రత క్రింద, మానవుని ఉగ్రత క్రింద, పాత్రల తీర్పులలో రానున్న దేవుని ఉగ్రత క్రింద ఉన్నాం.

**ఆంకర్ బర్గ్:...**ఔను. మొదటి ముద్రలో, తెల్లని గుఱ్ఱంపైన ఉన్న రౌతు అనే సంగతని ముందుగానేచర్చించాం. ఇక్కడ అతణ్ణి ఘనంగా పరిచయం చేస్తున్నారు. సముద్రంలోంచి వచ్చిన క్రూర మృగమని చెప్పారు మార్క్! యోహాను ఏమంటున్నాడు?

**హిట్చ్ కాక్:...**ఊ ఔను పన్నెండవ అధ్యాయంలో మనకు పరిచయంచేయబడిన సాతాను మెస్సయ్యకు ప్రధాన విరోధి, యూదులకు ప్రధాన విరోధి ఇతడెవరు? తర్వాత, యూదులకు వ్యతిరేకంలో ఆ కాలంలో అతడు ఉపయోగించుకోబోతున్న మానవపరికరాలు ప్రకటన గ్రంధంలో మనకు పరిచయం చేయబడుతున్నాయి. మొదటిది సముద్రంలోంచి బైటకు వస్తున్న ఘట సర్పం. దీని వివరణ దానియేలు గ్రంధం 7 వ అధ్యాయంలోని 7 తలలు, 10 కొమ్ములతో ఉన్న క్రూరమృగపు వివరణతో పోలి ఉన్నది. ఇప్పుడు దానియేలు గ్రంధంలోకి వెనక్కెల్తున్నాం. ఈ క్రూరమృగం అంత్యదినాలలో, వివిధరకాల మృగాలను అక్కడి రకరకాల సామ్రాజ్యాలను కలిపివేసిన సూచనగా ఉన్నది.

13 వ అధ్యాయంలోని క్రూరమృగం సముద్రంలోంచి వచ్చిందని వ్రాయబడింది. ప్రకటన 17: 15, అనేక దేశాలను సూచిస్తున్నది. కనుక ఈ నాయకుడు అన్యులలోంచి ప్రజలను పరిపాలించేందుకు వస్తాడు, అతడిని ఈ వాక్య భాగం వివరిస్తున్న విదానాన్ని చూస్తే. అతడు సాతానుచే శక్తిని పొంది లోకానికివస్తాడనిపిస్తున్నది. అతడు మొత్తం భూమిని పరిపాలించేందుకు వస్తాడు. ఇతడు అన్యజనులలోంచి ప్రపంచాన్ని పరిపాలించేందుకు వస్తాడు సాతానుచే ఉపయోగింపబడతూ, సాతానుచే శక్తిని పొంది యూదులను మట్టుపెట్టేందుకు ప్రయత్నిస్తూ మరల వస్తాడు. ప్రజలందరూ తనను ఆరాధించాలని ఆజ్ఞాపిస్తాడు. కనుక యేసు క్రీస్తు మరల ఈ లోకానికి రావడానికి ముందు అతడు మాహానియంతగా పరిపాలించబోతున్నాడు.

**ఆంకర్ బర్గ్:...**మనకు సమయం మించిపోతున్నది ఎడ్. క్రీస్తు విరోధిని గురించి వాక్యంలో ముఖ్యమైన వివరాలు ఇవ్వబడ్డాయి. అతణ్ణి గురించి వచ్చేవారం మరింతగా చర్చిద్దాం. డాన్ని కొంచం క్లుప్తంగా చెప్పండి. మనం చర్చించిన అంశాలలోని కొత్త సంగతులేమిటి?

**హిండ్సన్:...**చూడండి. తర్వాత మనం గ్రంధంలో క్రీస్తు విరోధిని క్రూర మృగంగా స్పష్టంగా గుర్తించగలం. అతడే గొర్రెపిల్ల క్రీస్తును ఎదిరిస్తున్నాడు. వీరిరువురి మధ్య పోరాటం చివరిగా అర్మగిద్దోనులో జరుగుతుంది. ఈ

మధ్య కాలంలో, క్రీస్తు విరోధి ఆత్మలోకంలో సజీవంగా తిరుగుతుంటుందని బైబిలు స్పష్టంగా చెబుతున్నది. ప్రజలు యేసు క్రీస్తును, క్రీస్తుకు సంబంధించిన పనుల్ని వ్యతిరేకిస్తుంటారు. యోహాను పత్రికల ప్రకారం పలువురు క్రీస్తు విరోధులు, అబద్ధ ప్రవక్తలు, అబద్ధ బోధకులు ఈ లోకంలో తిరుగుతారు. వాళ్ళందరిలో ముఖ్యుడు క్రీస్తు విరోధి భవిష్యత్తులో వస్తాడు. ఇతడే, ఇశ్రాయేలు దేశంతో ఒప్పందం చేసుకుని ఆ తర్వాత ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఇశ్రాయేలు ప్రజల్ని నాశనం చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేయబోతున్న వ్యక్తి. ఈ సంగతి ప్రకటన గ్రంధంలో స్పష్టంగా చెప్పబడిందని నేననుకుంటున్నాను. క్రూరమృగము ఇప్పుడే మానవ సముద్రంలోంచి లేస్తున్నది. అతడు పాలించేందుకు వస్తున్నాడు. అతడు వచ్చినప్పుడు ఏమౌతుందనేదే తర్వాతి ముఖ్యమైన ప్రశ్న.

**ఆంకర్ బర్గ్:...**ఔను అతడి అనుచరుడు అబద్ధ ప్రవక్తను గురించి కూడా చర్చించబోతున్నాం. అంతేకాక, ఈ సంగతులు జరిగినప్పుడు మనం శ్రమలకాలం మధ్యలో, మూడున్నర సంవత్సరాల కాలం మధ్యలో ఉంటామని దానియేలు గ్రంధం చెబుతున్నది. మనం శ్రమలకాలం మధ్యలో ఉన్నామని ఏసంఘటనను బట్టి గ్రహించగలం? తర్వాతి కార్యక్రమంలో వీటిని చర్చిద్దాం, తప్పక చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

మా వెబ్ సైట్: **JAshow.org**